నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 23 ఆగస్టు 2025 8 పేజీలు





# వర్షాకాలం.. వ్యాధుల కాలం..







సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వర్షా కాలం అంటేనే సీజనల్ వ్యాధులు విజృంభించే కాలంగా పేరుంది.. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఈగలు, దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగీ, ఇతర విష జ్వరాల బారిన పడుతుంటారు.. అంటూ వ్యాధులు శరవేగంగా వ్యాప్తి చెందుతాయి. కలుషిత నీటితో పాటు ఈగ వల్ల డయేరియా, అతిసారవంటి వ్యాధులతో ప్రజలు, చిన్నారులు ఇబ్బందులు పడుతుంటారు.

- సీజనల్ వ్యాధులతో జర పైలం..!
- ఈగలు, దోమలతో పొంచి ఉన్న ప్రమాదం.
- పరిశుభ్రత పాటిస్తేనే.. ఆరోగ్య భద్రత.
- గ్రామాల్లో అప్రమత్తం చేస్తున్న వైద్యాధికారులు.

2లో

## ప్రభుత్వ పథకాలతో ప్రజల కళ్లలో ఆనందం

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

గ్రామాల్లో తిరుగుతుంటే ప్రజల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలేనని పేర్కొన్నారు. మాచారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సర్దపూర్ తండాలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, నెమలిగుట్ట తండాలో రూ.12 లక్షలతో అంగన్?వాడీ భవనం, మర్రి తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవనానికి శంకుస్థాపన నిర్వహించారు. అలాగే గుంటి తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, వడ్డెర కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం, వెనుక తండాలో రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం, పాల్వంచ మండలం వాడి గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవన నిర్మాణాలకు పూజా (మిగతా 2లో)



## ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వివరాలు 2లో)



## పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి
- కలెక్టర్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (వివరాలు 2లో)



# వర్షాకాలం.. వ్యాధుల కాలం..

**- దోమలతో మరింత జాగ్రత్త..**

దోమ కాటు వల్ల మలేరియా, డెంగి, చికెన్ గున్యా తదితర విషజ్వరాలు విజృంభిస్తాయి. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంటి లోపల, బయట, చుట్టుపక్కల దోమల వృద్ధిని నిరోధించే ప్రక్రియలతో దోమ కాటు నుండి తప్పించుకునేందుకు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు. గ్రామాల్లో చేపట్టే యాంటీ లార్వా ఆపరేషన్లు, దోమల మందు పిచికారి, ఫాగింగ్ పై ఆధారపడకుండా ఎవరికి వారు తీసుకునే జాగ్రత్తలతో వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని వైద్యులు సూచనలు చేస్తున్నారు. ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.

**- నిర్లక్ష్యం చేస్తే.. ప్రాణాల మీదకే.**

వర్షాకాలంలో ఈగలు, దోమలు అత్యంత ప్రమాదకరం. ఈగలు వదిలే వ్యర్థాలు, దోమకాటు వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. కలరా, కామెర్లు, టైఫాయిడ్, విరేచనాలు తదితర రోగాల బారిన పడతారు. ప్రధానంగా బహిరంగ మలవిసర్జన, అపరిశుభ్రత తినుబండారాలు, వ్యర్థాలు పారేసిన ప్రాంతంలో ఈగలు ఎక్కువగా వృద్ధి చెందుతాయి. సాధారణంగా మాంసం విక్రేత కేంద్రాలు, మురుగునీటి కాలువలు, కళేబరాలు, హొటల్లు తదితర ప్రాంతాల్లో ఈగలతోపాటు దోమలు అభివృద్ధి చెందుతాయి.

**- వ్యాధులు.. వాటి లక్షణాలు.**

దోమలు, ఈగల వల్ల సోకే డెంగీ, టైఫాయిడు వల్ల జ్వరం, నీళ్ల విరేచనాలు, చీము బంక విరేచనాలు ఎక్కువగా ఉంటాయి. నీటి శాతం తగ్గి డి హైడ్రేషన్ కు గురవుతారు. నీళ్ల విరేచనాలు, వాంతుల తరువాత శరీరములోని నీటి శాతం తగ్గి కలరా వ్యాధి కూడా సోకుతుంది. దీంతో కాలేయానికి వాపు రావడం, రక్త కణాలు తగ్గడం, కళ్ళు పసుపుపచ్చగా మారి కామెర్లు రావడం, కడుపు నొప్పి, దాహం, నోరు పొడిబారడం, చర్మం ముడతలు తదితర లక్షణాలు సోకినవారిలో వ్యాధులు కనిపిస్తాయి.

**- దోమలు, ఈగలు నివారణ ఇలా.**

వేప నూనె, కొబ్బరి నూనెను సమానంగా కలిపి చర్మంపై రాసుకుంటే దాదాపు ఎనిమిది గంటలపాటు దోమలు, ఈగలు దరి చేరవు. యాంటీ బాక్టీరియా, యాంటి ఫంగస్, యాంటీ వైరల్, గుణాలు వేప నూనెలో ఉంటాయి. నీటినిల్వ లోను వేప నూనె కలపాలి, అందులో ఏర్పడిన లార్వా చనిపోతుంది, వేరే తదితర నూనెలను సైతం నిలువ నీటిలో చల్లి దోమల వృద్ధిని నివారించవచ్చు. మొక్కలు కుండీల్లో, నీటి గుంతలు, సంపులు, కుండలు, కాలువలు, నల్ల గుంతలు, పాత టైర్లలో వీటిలో దోమ గుడ్లు పెరుగుతాయి. నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలి. పెరటిలో ఔషధ గుణాలు కలిగిన తులసి, పుదీనా, గ్రాస్ లెమన్ వంటి మొక్కలను పెంచితే దోమలు వృద్ధిని అరికట్టే అవకాశం ఉంటుంది.

**- దోమ తెరలు తప్పనిసరి.**

ప్రతి ఇంటిలో దోమ తెరలను వాడాలి, దోమ కాటు వేయకుండా నియంత్రిస్తాయి. చీకటి పడ్డాక తలుపులు, కిటికీలు తెరవకుండా ఉంటే ఇంటిలోకి రావు, కిటికీలకు, వెంటిలేటర్ లకు దోమతెరలు అమర్చుకోవాలి, పరిసర ప్రాంత నీటిని ఇంకుడు గుంతలు లోకి వెళ్లేలా చూసుకోవాలి, తాగు నీటి ట్యాంకులను తరచుగా క్లోరినేషన్ చేస్తుండాలి, పైపులైన్ లీకేజీ లను అరికట్టాలి, చెరువులు, కాలువలు, మడుల్లో గంబుజియ చేపలను వదలాలి.

**- జాగ్రత్తలతోనే వ్యాధుల దూరం.**

ప్రజలు వర్షాకాలంలో సోకే వ్యాధులను జాగ్రత్తలతోనే అరికట్టవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధులు పొంచి ఉండే కాలం కావడంతో కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలి. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుంటూ నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. వేడి ఆహారము, పానీయాలనే ఆహారంగా తీసుకోవాలి. దోమలు ఈగలు ఇతర క్రిములు వాలకుండా తినుబండారాలపై మూతలు ఉంచాలి. వాకింగ్ ద్వారా దోమలను నివారించాలి. ఇంటిని ఫినాయిల్ తో శుభ్రం చేసుకోవాలి. తినుబండారాలను రోడ్ల వెంట తినడం మానివేయాలి. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పై జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేప ట్టిందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వెల్లడిం చారు. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గం పరిధిలోని పాల్దా గ్రామంలో పనుల జాతరలో భాగంగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం కలె క్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. డిచ్ పల్లి మండలం ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఒడ్డెన్న అనే రైతుకు మంజూ రు చేసిన పశువుల కొట్టం నిర్మాణానికి కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాల్దా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతా లను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపా యలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహి స్తోందని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, అంగన్వా డి భవనాలు, పశువుల కొట్టాలు, కోళ్ల ఫారాలు, గొర్రెల షెడ్లు వంటి అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు. ఒక్క నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనే 33 అంగన్వాడి భవనాలను ఏకకాలంలో చేపట్టడం జరుగుతో ందని వివరించారు. పేదల సంక్షేమం, పల్లెల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగం గానే అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇంది రమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. బిల్లుల కోసం ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూ డదని, పైరవీలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తోందని అన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కూడా అర్హులకు కేటాయిస్తామన్నా రు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత దిశగా పెద్ద ఎత్తున కార్యక్ర మాలు చేపడుతున్నారని, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ యూనిట్లు, క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళా మార్ట్ లు తదితర వాటిని కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరో సా, రైతు బీమా, కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువులు, విత్తనాల పంపిణీ చేస్తుం న్నామని అన్నారు. సమాజంలో నిరుపేదలు కూడా గౌరవప్రదమైన జీవనాలు వెళ్ళదీయాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని కోరారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోందని అన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి కొత్త చట్టం రూపొందిం చి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపడుతూ పరిష్కరించడం జరుగుతోందన్నారు. కొత్తగా రూపొందిం చిన భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ తో పాటు సాదా బైనామా, పీ.ఓ.టీ భూములకు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరించేలా మార్గదర్శకాలను చేర్చిందని తెలిపారు. హైకోర్టు వెలువరించే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. లబ్దిదారులైన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం సెర్ప్, మెప్మాల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని వివరించారు. కాగా, లబ్దిదారులు అనవసర ఆడంబరాలకు పోయి గృహ నిర్మాణం వ్యయాన్ని పెంచుకుని అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రానున్న వారం పది రోజులలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. పనుల జాతరలో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను విరివిగా చేపడుతూ, గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమాలలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో ప్రజల కళ్లలో ఆనందం

(మొదటి పేజి తరువాయి)



కార్యక్రమాలు నిర్వహించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు..**

ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, ఆహార భద్రత కార్డులను షబ్బీర్? అలీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. సమస్యలు చెప్పుకుందామంటే నాయకులు గ్రామాల్లోకి వచ్చేవారు కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కరేషన్ కార్డు ఇవ్వలేదని.. పేదలకు ఇల్లు రాలేదని, బీఆర్ఎస్ నాయకులు మాత్రం లక్షాధికారులయ్యారని ఆరోపించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్? అలీ వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వారికోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని స్పష్టం చేశారు.

**9 రోజుల్లో రూ.9వేల కోట్లు..**

తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నామని షబ్బీర్?అలీ స్పష్టం చేశారు. నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు పేదల కోసం ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగరావు, పల్లె రమేష్ గౌడ్, గణేష్ నాయక్, బ్రహ్మానందరెడ్డి, భిక్కనూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, సుతారి రమేష్, ఇంద్ర సేనా రెడ్డి, స్వామి, నరసింహారెడ్డి, రాజు నాయక్, కొమురయ్య, లక్ష్మీరాజ్యం, చంద్ర నాయక్, దేవి సింగ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రజలకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సదాశివ నగర్ మండలంలోని తిమ్మాజివాడి గ్రామంలో పాల్గొని చాకలి ఎంకవ్వ గారి పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది. పశువుల షెడ్డు సంబంధించిన పేమెంట్ ను చెక్కు రూపంలో అందజేసి పాడి పశు వులను కలిగి ఉన్న రైతులు పశువుల షెడ్ల పథకంలో ఉపయోగించుకొని మరింతమంది పక్షుల షెడ్లను నిర్మించుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి, నాడెపు కంపోస్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షం నీరు భూగర్భంలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఐకెపి ద్వారా లోన్ ఇప్పించి త్వరగా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మెటీరియల్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు.తర్వాత గ్రామ సభలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్కువ పని దినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీ లను, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ ను సన్మానించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా 57 గ్రామపంచాయతీ భవనాలు, 50 అంగన వాడి భవనాలు, 134 స్కూల్ టాయిలెట్స్, మూడు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, మూడు కాంపోస్టు షెడ్లు, 19 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 400 పశువుల షెడ్లు, 21 మేకల గొర్రెల షెడ్లు, అజోల్ల పెంపకం, నాడేపు కంపోస్టు, పౌల్ట్రీ షెడ్లు, ఇంకుడు గుంతలు, ఉద్యాన తోటల పెంప కం పనులు ఈరోజు ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్, మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ ఏపీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ఇలియాజ్ జన్మదిన సందర్భంగా.. రక్తదాన శిబిరం విజయవంతం..

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ తనయుడు మహమ్మద్ ఇలియాజ్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయిందని నిర్వాహకులు డాక్టర్ బాలు,గంప ప్రసాద్ లు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను హెల్మెట్ ను అందజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడు తున్నారని తన కుమారుని జన్మదినం సందర్భంగా రక్త




దానానికి ముందుకు వచ్చిన వారందరూ ప్రాణదాతలే అని అన్నారు.జన్మదినం సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ రక్తదా న శిబిరంలో 105 యూనిట్ల రక్తాన్ని సేకరిం చడం జరిగింది. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మహమ్మద్ ఇలియాజ్ కు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ పురస్కారాన్ని డాక్టర్ బాలు, జలీల్,గంప ప్రసాద్ లు అందజేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు,మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, వివిధ మండలాల అధ్యక్షులు భీమ్ రెడ్డి,సుతారి రమేష్,అనంత రెడ్డి,యాదవ రెడ్డి,గూడెం శ్రీని వాస్ రెడ్డి,రమేష్ గౌడ్,పిప లక్కప త్తిని గంగా ధర్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,ఐరనీ సందీప్,మార్కెట్ కమి టీ చైర్మన్లు పాత రాజు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు గోనె శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,అన్ని మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలాల అమావాస్య

**సూర్య- నవీపేట్**



వ్యవసాయ పనులలో అన్నదాతకు తోడుగా ఉండే మూగజీవులను కొలిచే పొలాల అమావాస్యను శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రం తో పాటు నాళేశ్వర్ గ్రామంలో బసవన్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. హనుమాన్ దేవాలయాల చుట్టూ బసవన్నలతో ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. బసవన్నలు సంవత్సరం పాటు పడిన కష్టాలను పొలాల అమావాస్య రోజు సాంబశివుడితో చెప్పుకుంటాయి అనేది రైతుల నమ్మకం. అందుకే పొలాల అమావాస్య రోజు బసవన్నల బాధలను వినడానికి సాంబశివుడు హనుమాన్ ఆలయా నికి వస్తాడనే బస వన్నలను హనుమాన్ ఆలయం చెట్టు ప్రదక్షిణలు చేయిస్తారనేది రైతుల విశ్వాసం. గ్రామస్తులు మాట్లాడుతూ. పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి పాడిపంటలు, పశువులు బాగుండాలని వేడుకొని బసవన్నలను అందంగా అలంకరించి గ్రామంలో ర్యాలీ ర్యాలీ నిర్వహించి సాంప్రదాయ బద్ధంగా హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, చిన్నదొడ్డి ప్రవీణ్, సతీష్, భూమేష్, గణేష్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ లో అదరగొట్టిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**సూర్య కామారెడ్డి టౌన్**



శుక్రవారం స్థానిక ఇందిరా గాంధీ క్రీడా ప్రాంగణం ,కామారెడ్డిలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ మెన్ విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరి చారు. 400 మీటర్ల పరుగు పందెంలో సిహెచ్. వంశీ( బీకాం ద్వితీయ సంవత్సరం), 100 మీటర్ల పరుగు పందెంలో పి జ్ఞానేశ్వర్ ( బీఎస్సీ బి జెడ్ సి ద్వితీయ సంవత్సరం) ప్రథమ, ద్వితీయ స్థానంలోనూ, షార్ట్ పుట్ లో కౌశిక్ (బీఎస్సీ ఎంపీసీఎస్ ద్వితీయ సంవత్సరం) ద్వితీయ స్థానంలో నిలిచి మెడల్, సర్టిఫికెట్ కైవసం చేసుకున్నారు . ఈనెల 30 తారీఖున మహబూబ్ నగర్ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో కామారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యా ర్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఉన్నత లక్ష్యాలను సాధించడానికి, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొనుటకు, వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన సిహెచ్.వంశీ, పి. జ్ఞానేశ్వర్, కౌశిక్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.కిష్టయ్య, ఇంచార్జ్ పిడి డాక్టర్ జి . శ్రీనివాసరావు ఐక్యూఏసి, అకాడమిక్ సమన్వయ కర్తలు అంకం జయప్రకాష్, డాక్టరు పి. విశ్వ ప్రసాద్, బోటనీ విభాగం అధిపతి డాక్టర్ దినకర్ చిన్న తదితరులు ప్రశంసించి, అభినందించారు.

## జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదు

**సూర్య ఇందూర్**



ఖానాపూర్ లో గోదాములలో యూరియాను పరిశీలించిన గడుగు గంగాధర్. నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు శుక్రవారం నగర శివారులోని ఖానాపూర్ వద్దగల గోదాంలలో నిల్వ ఉంచిన యూరియా ను ఆయన జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదన్నారు .జిల్లాకు ఇప్పటికే 6700 మెట్రిక్ టన్నులు వచ్చిందని ఇంకా నాలుగు వేల టన్నులు మనకు రావాల్సి ఉన్నదన్నారు. 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా నిల్వ ఉందనీ ఎక్కడ ఇబ్బంది లేదన్నారు. ప్రతిపక్షాలు యూరియాకు సంబంధించి అనవసరంగా రాజకీయం చేస్తున్నాయన్నారు. కొన్నిచోట్ల ఇబ్బందులు ఉన్నాయని కానీ ఎక్కడ కూడా యూరియా కొరతలేదని రైతులు భూమి కూడడం వలన మరి ఇతర కారణాల వలన ఇబ్బందులు అవుతున్నాయని వాటిని ప్రతిపక్షాలు పెద్దగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన బురద చల్లే కార్యక్రమం జరుగుతుందన్నారు .ఈ తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మవద్దన్నారు .కాంగ్రెస్ పార్టీ రైతన్నల పెన్నిధని ,రైతుల పక్షాన రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు.

## పిల్లి శ్రీకాంత్ సన్మానించిన జిల్లా న్యాయవాదులు

**సూర్య ఇందూర్**



భారతీయ జనతా పార్టీ జిల్లా ఐటీ ఇన్చార్జి గా నియమితులైన యువ న్యాయవాది పిల్లి.శ్రీకాంత్ ను ఐటీ ఇన్చార్జి గా నియమితులైన సందర్భంగా ఈ రోజు న్యాయవాదులు సన్మానించడం జరిగింది. దీని ఉద్దేశించి న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఈరోజు జిల్లా పార్టీ పదాధికారిగా ఐటి ఇన్చార్జిగా నియమితులు కావడం చాలా శుభ పరిణామం ఇలాగే రాబోవు రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళీధర్, బిట్ల.రవి, సుభాష్ రెడ్డి, కేశవ్, నరేష్, శంకర్, పుణ్య రాజ్, మధుసూదన్,నారాయణ, అన్వేష్, వెంకటేష్, శ్రీ మన్, రాజశేఖర్, విక్రమ్, రోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో పనుల పండుగ కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



రామన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనుల పండుగ జాతర కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. మొక్కలు నాటడం షెడ్లు వేయడానికి ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాగిరపు శోభన్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్స్, అంగన్వాడి సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించి, పాఠశాలలో విద్య బోధన ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు సరస్వతి శ్రీధర్ విద్యార్థులు ఉన్నారు

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి, ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసన్నపల్లిలో పనుల జాతర కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లిలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించ నున్న పశువుల షెడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరుమల స్వామి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమెదా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యాదగౌడ్, మంద బాబు, గుడిసె నారాయణ, కారోబార్ వెంకట్,ఫీల్డ్ ఆసిసిస్టెంట్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శిగా వేల్పూర్ వాసి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలానికి చెందిన నర్సిరెడ్డి బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను బిజెపి కార్యదర్శిగా ఎన్నుకున్నందున పార్టీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజే శారు అదేవిధంగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జున రెడ్డి ఎంపీ అరవింద్ కు జిల్లా అధ్యక్షు లు దినేష్ కులచారికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## మద్యానికి బానిసగా మారి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



మద్యానికి బానిసగా మారి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జంగంపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సైదుగారి శ్రావణ్ (45) అనే వ్యక్తి గత కొంతకాలంగా మద్యానికి అలవాటు పడి మద్యం సేవిస్తూ ఎలాంటి పనులు చేయకుండా జులాయిగా తిరుగుతుండడంతో కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోకుండా మద్యం మత్తులో గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# మసక బారిన జానపదాల జాజి పరిమళం

**సూర్య నసురుల్లాబాద్.**

ఒకప్పుడు గ్రామీణ జీవన విధానంలో జానపద కళలు అంతర్భాగంగా ఉండేవి. బుర్రకథ, ఓయిలాట, కొలాట, కత్తెలాట, జానపద గీతాలు, పల్లెటూరి కథలు,ఇవన్నీ పల్లెలో ప్రజలకు వినోదాన్ని మాత్రమే కాకుండా విజ్ఞానాన్ని, ఆచారాలను, విలువలను కూడా అందించేవి. పంట పండగలు, జాతరలు, శుభకార్యాలు అన్నీ జానపద కళలతో మేళవించి సాగేవి.అయితే కాలం మారింది. టీవీ, సినిమాలు, సోషల్ మీడియా వినోదాలతో కొత్త తరాలు మంత్ర ముగ్ధులవుతున్నాయి. ఫలితంగా జానపద కళల పట్ల ఆసక్తి తగ్గిపోయింది. ఒకప్పుడు కళాకారులను ఊరంతా ఆహ్వానించి గౌరవించేవారు. కానీ ఇప్పుడు వారికి అవకాశాలుదొరక డం చాలా



అరుదు. ఈపరిస్థితిలో అనేకమంది కళాకారులు జీవనోపాధి కోసం వేరే పనులు వెదుక్కోవాల్సి రావడంతో క్రమంగా జానపదాల జాజి పరిమళం మసక బారింది.జానపద కళలు కేవలం వినోదం కాదుబీ అవి మన సంస్కృతి చిహ్నాలు. పల్లె సంస్కృతి, రైతు జీవనశైలి, సామాజిక విలువలు, ఇవన్నీ జానపదాల్లో సజీవంగా కనిపిస్తాయి. ఈ కళలు మాయంఅయి తే మన మూలాలను కోల్పోతామనే నిజం మనం మరచిపోకూడదు. ప్రభుత్వం, సాంస్కృతిక సంఘాలు, విద్యాసంస్థలు ముందుకు రావాలి. పాఠశాలల్లో జానపద కళల ప్రదర్శన లను తప్పనిసరిగా నిర్వహించాలి. జానపద కళాకా రులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. సినిమాలు, టీవీలు ఎంత ముఖ్యమో,మన జానపద సంస్కృ తిని నిలబెట్టుకోవడం కూడా అంతే అవసరం. ప్రపంచ జనపద దినోత్సవం సందర్భంగా మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమి టంటే జానపద కళలు కేవలం గతాన్ని గుర్తు చేసే చిహ్నాలు కావు, అవి మన భవిష్యత్తుకుమూలస్తంభాలు వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

## శివ సహస్ర నామపారాయణంకు బాన్సువాడ నుంచి

**సూర్య బాన్సువాడ రూరల్**



శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి ఇంటర్నేషనల్, ధర్మో రక్షణ రక్షిత ట్రస్ట్, వాసవి ఇంటర్నే షనల్ పరివార్ మహిళ తెలంగాణ రాష్ట్ర శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ మన్నెగూడలోని బీఎంఆర్ సరిత కన్వెన్షన్ హాల్లో మహోత్సవంగా మణిద్వీప వర్ణన పూజ, శివ సహస్రనామ పారాయణం భక్తి పారవశ్యంతో జరిగింది.ఈ పవిత్ర కార్యక్రమం శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామీజీ నేతృత్వం వహించఎగా, రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ముఖ్యంగా బాన్సువాడ మండలం నుంచి పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొనడం విశే షం. బాన్సువాడ పట్టణం, తాడ్కోల్ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళ భక్తులు తరలి వెళ్లారు. బాన్సువాడ నుంచి గంగా జ్యోతి ఆధ్వర్యంలో విజయలక్ష్మి, ధనలక్ష్మి, పద్మ, భాగ్య, కవిత, కాశీనాథ్, ఎల్లన్న పటేల్‌తో పాటు మరో 50 మంది భక్తులు ప్రత్యేక బృందంగా చేరుకున్నారు. మహిళా భక్తులందరూ ఒకే రకం దుస్తు లు ధరించి కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులు శివనామ స్మరణలో మునిగి, శివ సహస్రనామ పారాయణంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. మణిద్వీప వర్ణన పూజతో వేదిక ఆధ్యాత్మిక శోభతో కళకళ లాడింది. శివ స్వామీజీ ఆశీస్సులు అందు కున్న భక్తులు, ఇలాంటి కార్యక్రమాలుసమాజంలో భక్తి, సేవ, ఐక్యతా భావా లను పెంపొందిస్తా యని పేర్కొన్నారు.శివుని నామ స్మరణే సమస్త దోషాలను తొలగిస్తుంది అని శివ స్వామీజీ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమం భక్తి ప్రపత్తి, ఆధ్యాత్మిక ఉత్సాహానికి నిదర్శనంగా నిలిచింది.

## బీసీ ఆర్మూర్ యూత్ డివిజన్ అధ్యక్షుడు గా పడగల్ వాసి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం హన్మాన్ నగర్ (పడగల్) గ్రామానికి చెందిన దారంగుల రాజు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర.సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్మూర్ డివిజన్ యూత్ అధ్యక్షుడి గా నియమించడం జరిగిందని బీసీ యూత్ జిల్లా అధ్యక్షుడు గుడాల అరుణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. మీరు మరింత ఉత్సాహంగా బీసీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, బీసీ వర్గాలకు రాజ్యాధికారం సాధించే క్రమంలో ముందు వరుసలో నిలువలాని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ ప్రసాద్, బీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ మంచిర్యాల ప్రభాకర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. రుక్మాజీ, జిల్లా నాయకులు ఒజా గంగా మోహన్, తాడూరి నరేష్, శ్రీ రామోజీ వినోద్, మునిగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల దగ్గర డీజే లకు అనుమతి లేదు

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలో గణేష్ మండలి సభ్యులందరి కూర్చోబెట్టి వారికి ఒక అవగాహన కల్పించడం జరిగింది గణేష్ మండపాల దగ్గర బహిరంగంగా ఎక్కడైనా గానీ డీజే అనుమతి లేదు భారీలౌడ్ స్పీకర్స్ మరియు అధిక సౌండ్ సిస్టంతో ప్రజలకు కాలనీ వాసులకు ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు , ఎలాంటి కంప్లైంట్ రాకూడదు అని వారికి అవగాహన కల్పించారు.

## తెలుగు భాషా పరిరక్షణ కు బృందాల ఏర్పాటు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్షి అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభమైన అక్షర పల్లకి కార్యక్ర మానికి మంచి స్పందన లభించడంతో ఇట్టి భాషను పరిరక్షించ డానికి ఉపాధ్యాయ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అక్షర పల్లకి శ్రీకర కర్త ఎమ్మెస్ ఆచార్య తెలిపారు. తెలుగు భాష రక్షణ కోసం చేపట్టిన ఈ కార్యక్రమం గత నెల ప్రారంభమై అందరికీ ఉన్న మాతృభాషాభిమానంతో, ప్రగతి పథం వైపు అడుగులు వేస్తున్న శుభ సందర్భంగా మరింత వేగం పెంచడానికి అక్షర పల్లకి తెలుగు భాష పరిరక్షణ సభ్యుల బృందాలను ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. మండల ప్రాథమిక స్థాయి పాఠశాల బృందంలో , వే ల్పూర్ మండల విద్యాశాఖ అధికారి ప్రాథమిక స్థాయిలో ఆ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులందరూ ఉంటారనీ ఉన్నత పాఠశాలలో తెలు గు పండితులు,వేల్పూర్ బాలుర , ఎస్సీ మరియు బిసి వసతి గృహాల అధికా రులు ఉంటారని తెలిపారు.దీని ప్రధాన ప్రత్యక్ష పర్యవేక్షకులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజన్న, ప్రాథమిక పాఠశాల పర్యవేక్షకులుగా ప్రధానోపాధ్యాయులు శ్రీ దత్త ప్రసాద్ వ్యవహరిస్తారు అని తెలిపారు.

## మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అంతంపల్లిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో రెండు అంగన్వాడి భవనాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంతంపల్లి గ్రామంలో నిర్మించిన పశువుల షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మహేష్ గౌడ్, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, లింగాల కిష్టా గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, దుంపల మోహన్ రెడ్డి, నర్మాల రామచంద్రం, కోటాను స్వామి, పార్టీ నాయకులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో సబ్ కలెక్టర్ పర్యటన

**సూర్య పిట్లం**



మండలం అన్నారంలో శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. నాగమడుగు కెనాల్ కోసం భూముల సేకరణ విషయంలో సంబంధిత రైతులతో చర్చలు జరిపారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ నరేందర్ గౌడ్, గిర్దావర్ శీతల్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు

## పారడపల్లిలో పనుల జాతర కార్యక్రమం

**సూర్య పిట్లం**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా ఈరోజు పారడపల్లిలో రూ.8 లక్షల విలువైన సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయన్నారు.

## అంగన్వాడి కేంద్రాల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య రెంజల్**



మండలంలో నూతనంగా రెండు అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి, డిఎల్పిఓ నాగరాజు చేపట్టారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి, అంబేద్కర్ నగర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర అనే కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్, ఐసిడిఎస్, ద్వారా మంజూరు చేసినటువంటి 12 లక్షల రూపాయల నిధులతో రెండు భవనాలకు, 24 లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం పనుల జాతర లో భాగంగా పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వర్లు, ఎంపీఓ రఫీ అహ్మద్, ఏఈ వినయ్ కుమార్, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, మాజీ సర్పంచులు జావిద్, గయాసోద్దీన్, కలీం బేగ్, డైరెక్టర్ అంజయ్య, కాంగ్రెస్ బోధన్ యూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు కార్తీక్, కిరణ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, కాంగ్రెస్ నాయకులు ఒడ్డెక్క మోహన్, రవి, మీర్జా అవేజ్ బేగ్, పురుకాన్, శివ, ఉద్ధవ్, అంగన్వాడి కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్ అందజేత

**సూర్య పిట్లం**




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పిట్లం గ్రామ పంచాయతీ కి బాడీ ఫ్రీజర్ అందజేసినట్లు పంచాయతీ కార్యదర్శి బలరాం తెలిపారు. ఈ ఫ్రీజర్ బాక్స్ ను లయన్ సంజీవ్ రెడ్డి స్వంత నిధులతో అందజేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమం లో MPDO రఘు, లయన్స్ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బాలు, కోశాధికారి మారుతీ రెడ్డి, జిల్లా చైర్మన్ లు నారాయణ రెడ్డి, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట మండలంలో జాతర వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండాపూర్. గుడితాండ గ్రామ ంలో పశువుల కొట్టు వద్ద మేజిక్ సోక్ పిట్ పనులకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆర్గొండ గ్రామంలో 100రోజుల ఉపాధి హామీ కింద పని చేసిన కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీఓ రఘురాం.. పంచాయితీ అధికారులు పాల్గొని పనుల జాతర విజయవంతంగా అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది..

# పట్టణ సమస్యల పరిష్కారానికి బిజెపి వినతి పత్రం

**సూర్య, బాన్సువాడ రూరల్.**
బాన్సువాడ మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిజెపి నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర బిజెపి శాఖ పిలుపు మేరకు పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బాన్సువాడకు వెళ్లే రహదారి గుంతలతో నిండిపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రహదారుల మరమ్మతులు చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో సీసీ



రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడంతో పాటు, తాగునీటి సరఫరా మెరుగు పర్చేందుకు వాటర్ ఫిల్టర్ బెడ్ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.పట్టణంలో కోతులు, కుక్కలు, దోమల బెడద పెరిగిపోవడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కూడా కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి ప్రసాద్, నాయకులు చిదుర సాయిలు, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అందె చిరంజీవి, ఉమేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి చీకట్ల రాజు, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, రామకృష్ణ, అనిల్, బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి, గంగారం, శ్రీకాంత్, శంకర్, భూమేష్, సాయి రెడ్డి, అంజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మందకృష్ణ మాదిగ ఎల్లారెడ్డి కి రాక

**సూర్య, నాగిరెడ్డి పేట్**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేడు ఎల్లారెడ్డి పట్టణానికి రానున్నారని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుంటోల్ల యాదయ్య మాదిగ, మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని బాలగౌడ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, చేయూత పెన్షన్ దారుల సన్నహాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడనున్నారని తెలిపారు. వచ్చేనెల హైదరాబాదులో తలపెట్టనున్న భారీ బహిరంగ సభకు వికలాంగులు వృద్ధులు వితంతువులు చేయుత పెన్షన్ దారుల పెన్షన్ పెంపు కోసం దిశా నిర్దేశం చేయనున్నారని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ ఇస్తానన్న మాట ప్రభుత్వం నిలబెట్టుకోలేదని పెన్షన్ల పెంపు, నూతన పెన్షన్ దారులను గుర్తించి తక్షణమే ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగిందని కావున మండలంలోని వృద్ధులు వితంతువులు, వికలాంగులు చేయూత పెన్షన్ దారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని వినతి పత్రం అందజేత

**సూర్య, రాజంపేట**



కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట మండల బిజెపి నాయకులు ఎమ్మా ర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని, ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి సొసైటీలో సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షులు సాయి రెడ్డి. రమేష్ రావు. అరుణ్ గౌడ్. సీనియర్ నాయకులు రామ్ రెడ్డి చంద్రం శ్రీను బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవరాత్రులకు ముస్తాబవుతున్న కామారెడ్డి పట్టణం

**సూర్య, కామారెడ్డి టౌన్**



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణాన్ని సుందరీకరణలో లో ఒక భాగంగా ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడానికి ట్రాఫిక్ పోలీస్ సూచనల మేరకు పట్టణ పోలీసు మున్సిపల్ అధికారుల సహాయంతో ప్రధాన కూడాలలో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడం కోసం నిబంధనలో భారీకేట్స్ ,లైనింగ్ రాడ్స్/హార్డిల్స్ cc కెమెరాలు గాని ఏర్పాటు చేయడంలో నిమగ్నం అయ్యారు

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య, నిజాంసాగర్**



రాష్ట్రంలోని అన్ని గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం జుక్కల్ మండలంలోని ఖండేబల్లూర్ గ్రామంలో పనుల జాతర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పనుల జాతర పనుల ప్రారంభోత్సవం కొత్తగా చేపట్టే పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా 2,198.83 కోట్ల వ్యయంతో 1,01,589 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, పొలాలకు మట్టి రోడ్లు, చెక్ డ్యామ్ లు, ఊట కుంటల నిర్మాణం, గ్రామీణ రహదారులు,పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాల నిర్మాణం,నర్సరీల పెంపకం,అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు తదితర పనులు చేపడతామన్నారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఖండేబల్లూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోవింద్ గారు ఈరోజు ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ లో బిక్కనూర్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**



అథ్లెటిక్స్ పోటీలలో మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కోచ్ భరత్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 విభాగంలో నందిని గోల్డ్ మెడల్స్ సాధించగా, అండర్ 16 విభాగంలో నిరీక్షణ సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ భరత్ తెలియజేశారు. మండలంలో ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని వారి ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించాడు.

## విద్యార్థులు సాధించిన విజయాలు

**సూర్య, మోపాల్**
మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన జడ్పీఎచ్ఎస్ విద్యార్థులు సాధించిన విజయాలకు చోటు దక్కిందని తెలంగాణ టీచర్స్ యూనియన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము తెలిపారు స్కూల్ ఎడ్యుకేషన్ వారు విడుదల చేసిన విద్యార్థుల విజయ గాథ ట్రయల్ బ్లేజర్లో విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగు పండితుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు ను శాలువాతో సత్కరించారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు వసంత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతరలో భాగంగా షెడ్డు ప్రారంభం

**సూర్య, రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నటువంటి పనుల జాతరలో భాగంగా షెడ్డు ను ప్రారంభించినట్లు ఎంపీడీవో కరుణాకర్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకంలో గ్రామానికి చెందిన ఓ రైతు షెడ్ నిర్మాణం చేపట్టడంతో పనుల జాతరలో భాగంగా షెడ్డు ప్రారంభించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల కోసం పలు రకాల పథకాలను అందించడం జరుగుతుందన్నారు. 85 వేల రూపాయలతో రైతు నిర్మాణం చేపట్టినటువంటి షెడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రమణ, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాయారెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, మాజీ సర్పంచ్ జావిద్, డైరెక్టర్లు శ్రీను, అంజయ్య,బోధన్ యూత్ అధ్య క్షులు, మండల అధ్యక్షులు కార్తీక్, కిరణ్, ఓబీసీ మండలాధ్యక్షుడు నితిన్, కాంగ్రెస్ నాయకులు ఒడ్డెక్క మోహన్, పురం నరసయ్య, గంగాధర్, మోహన్,లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి ఘనంగా సన్మానం

**సూర్య, రెంజల్**



మండలంలోని దూపల్లి ప్రధానో పాధ్యాయులుగా బాధ్యతలను స్వీకరించిన మాధవ రెడ్డికి ఘనం గా సన్మానం చేపట్టారు. శుక్రవారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు లుగా బాధ్యతలను స్వీకరించడంతో ఆయనకు తోటి ఉపాధ్యాయులు పూలమాల శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ప్రధానోపాధ్యాయులుగా ఉన్నటువంటి గణేష్ రావు పదవి విర మణ పొందడంతో, ఖాళీగా ఉన్నటువంటి ఆయన స్థానంలో నందిపేట్ మండలం నుండి మాధవరెడ్డి బాధ్యతలను స్వీకరించి నట్లు ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయ బృందం వెంకటలక్ష్మి, ప్రభాకర్, సాయన్న, కృష్ణ, రాజేశ్వర్, రాధ, సురేష్, సంధ్యారాణి, దేవమ్మ, పోశెట్టి, శ్రీనివాస్ సిబ్బంది లు ఉన్నారు.

## బోర్లంలో సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులకు భూమిపూజ

**సూర్య, బాన్సువాడ రూరల్.**



రాష్ట్రవ్యాప్తంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి జాతరలో భాగంగా బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని డబుల్ బెడ్రూం, ఎల్లమ్మ కాలనీలో సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యాయి. ఎస్సీ సబ్ ప్లాన్ పథకం క్రింద రూ.70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ పనులకు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ శుక్రవారం భూమిపూజ చేశారు.ఈసందర్భంగా కాసుల బాలరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల మౌలిక వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్, మండలస్థాయి అధికారులు, బోర్లం గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్,ఎజాజ్,ఖాలీక్, శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులు పంపిన ఉద్యమకారులు

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మండల కేంద్రంలోని అతిథి గృహంలో శుక్రవారం జరిగిన సమావేశంలో TUF తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనుగుర్తుచేస్తూ రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులు పంపారు.కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గౌరవించేందుకు 250 గజాల గృహ స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు ఈ హామీలు అమలు కాలేదని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మలిదశ ఉద్యమకారులు మాట్లాడుతూ ఉద్యమసమయంలో ప్రాణాలకే తెగించి పోరాటం చేసిన మమ్మల్ని,నేడు మరిచిపోవడాన్ని భరించలేం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. లేకపోతే మా పోరాటం కొనసాగుతుంది అని హెచ్చరించారు.పోస్ట్‌కార్డు ఉద్యమంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ ఉడుత గంగాధర్ గుప్తా, బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి గంజివార్ చందు, దండు విజయ్ కుమార్, భాస్కర్ గౌడ్, ఎదుబల్లి కృష్ణ, ఎర్రవట్టి సాయిబాబా, కల్వా శ్యామ్, అరగొండవర్ హన్మాండ్లు, అగ్లవే దత్తు, గైని గంగారాం, సురేష్, చిదుర నీలాధర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎల్లారెడ్డికి మందకృష్ణ మాదిగ రాక

**- పెన్షన్ దారులారా తరలిరండి**

**- ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కంటి పద్మారావు మాదిగ**

**సూర్యఎల్లారెడ్డి**



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు నిర్వహించే సభలో పాల్గొనేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎల్లారెడ్డికి రానున్నట్లు ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కంతి పద్మారావు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సమావేశం నిర్వహించనున్న బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచి ఇవ్వాలన్నారు. లేకుంటే వచ్చే నెల 9వ తేదీన రాష్ట్ర రాజధానిలో పెన్షన్ దారులందరితో కలిసి భారీ బహిరంగ సభనిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. కాగా నేడు బాల గౌడ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోయే పెన్షన్ దారుల సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు

## డెంగ్యూ నివారణకు ముందస్తు జాగ్రత్తలు

**- అడిషనల్ డీఎంఈ జిజిహెచ్ సూపర్డెంట్ పెరుగు వెంకటేశ్వర్ల**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

డెంగ్యూ జ్వరంలో ప్లేట్ లెట్స్ తగ్గడం, డీహైడ్రేషన్ కావడం ప్రమాదక రమని కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ , అడిషనల్ డీ ఎమ్ ఈ, డాక్టర్ పెరుగు వెంకటేశ్వర్లు చెప్పారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్య తీసుకోవాలన్నారు. ప్లేట్ లెట్స్ పడిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. వైద్యులు ప్రొఫె సర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్సులు ఇతర మెడికల్ కాలేజీ సిబ్బంది అవగా హన సమావేశంలో పాల్గొన్నారు. నివాస ప్రాంతాలలో నీరు నిల వద్దన్నారు. ప్రస్తుతం డెంగ్యూ ప్రమాద స్థాయిలో లేదన్నారు. డెంగ్యూ మరణాలు సంభవించలేదన్నారు. డెంగ్యూ ప్రమాదాలు సంభవించలేద న్నారు. దోమ లార్వా పెరగనియొద్దన్నారు. డెంగ్యూ దోమ 5 కిలోమీటర్లు ప్రయాణి స్తుందన్నారు. డెంగ్యూ జ్వరం ఒక్కరికి ఉంటే ఇంట్లో అందరికి వస్తుంద న్నారు. తలనొప్పి జ్వరం తో పాటు ప్లేట్ లెట్స్ తగ్గడం, 10 రోజుల తర్వాత డిహైడ్రేషన్ కావడం ప్రమాదకరమైన విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. డెంగ్యూ వైరస్ విషం లాంటిది అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడిసిన్ హెచ్ ఓ డి శివ ప్రసాద్, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణనాయక్, సర్జన్ హెచ్ఓడి రామ్ సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ యాదగిరి, సంతోష్, భరద్వాజ్, ప్రొఫెసర్లు వైద్యులు నర్సింగ్ మెడికల్ ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కడారి గంగాధర్ కు ఎస్ఐగా ప్రమోషన్

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న కడారి గంగాధర్ కు ఎస్ఐగా ప్రమోషన్ లభించింది.శుక్రవారం జిల్లా కమిషనర్ కార్యాల యంలో సీపీ సాయి చైతన్య ఉత్తర్వులు జారి చేశారు.కడారి గంగాధర్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచలంచలుగా పదోన్నతులు పొంది ఎస్ఐగా ఎదిగారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ..అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పదోన్నతి రావడంతో ఎంతో ఆనందంగా ఉందని ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా గంగాధర్ ఎస్ఐగా పదోన్నతి పొందడం పట్ల పలువురు మిత్రులు, బంధువులు,పోలీస్ శాఖ ఉద్యోగులు ఆయన్ను అభినందిస్తున్నారు.

## రూరల్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ మోటాడి రెడ్డి కార్యవర్గ సంఘం

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ పట్టణ మోటడి రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సంఘ సభ్యులు నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సంఘాన్ని మన మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణ మొటడి రెడ్డి సంఘం అధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, మురళి రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ రెడ్డి, జగన్ రెడ్డి, గంగారెడ్డి, రవీందర్ రెడ్డి,సంఘ సలహాదారుడు గుడిపల్లి నాగిరెడ్డి అన్నం సతీష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, హ న్మేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇలియాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బీబీపేట్**



తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తనయుడు రాష్ట్ర యువ జన కాంగ్రెస్ నాయకులు ఇలియాస్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, చింతర్ల మోహన్ రెడ్డి, రంగు శ్రీనివాస్ లు కలిసి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికన్నా ఆపద వస్తే నేనున్నా అంటు భరోసా కల్పించే యువ నాయకులు ఇలియాస్ భవిష్యత్తు లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

## ఛలో బోధన్

**సూర్య బోధన్**



వికలాంగుల, పెన్షన్ 4000 నుంచి 6000 పెంచాలని వితంతువులకు, చేయూత పెంచినదారులకు 2000 నుంచి 4000 పెంచాలని కండరాల క్షీణత వారికి 15000 ఇవ్వాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్, చేస్తూ శనివారం మహా గర్జన సన్నాహక సభ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సన్నాహక సదస్సు బోధన్ పట్టణంలో అయోష గార్డెన్‌లో ఏర్పాటుచేశారు. ఈ మహాగర్జన సన్నాక సదస్సుకు ముఖ్య అతిధులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు. గనుక బోధన్ చుట్టుపక్కల మండలాల వారు వేలాదిగా వికలాంగులు పించన్ దారులు తరలివచ్చి సభను విజయవంతం. చేయవలసిందిగా కోరారు. పోతంగల్ ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవ రావు ఆధ్వర్యంలో వందలాదిమంది తరలి వెళ్లాలని తెలిపారు.

### మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒకరోజు రిమాండ్

**సూర్య,నాగిరెడ్డి పేట,**

మండలంలోని వాడి గ్రామానికి చెందిన పోల్కంపేట అంజయ్య మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపగా, అతన్ని పట్టుకొని శుక్రవారం ఎల్లారెడ్డి కోర్టుకు పంపించగా కోర్టు అతనికి ఒకరోజు రిమాండ్ విధించినట్టు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కు జిల్లా జట్లు

**సూర్య ఇందూర్**



ఈనెల 23 ,24 తేదీ లలో అసిఫాబాద్ జిల్లా గోలేటి లో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా, పురు షుల బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ కు నిజాంబాద్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తుదిచెట్టును ఎంపిక చేయడం జరిగింది. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిజామాబాద్ డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ లో పురుషులకు, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ మోర్తాడ్ లో మహిళల క్రీడాకారులకు సన్నత శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు నిజాం బాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. పురుషుల విభాగంలో ఆనంద్, కార్తీక్, సాయి కుమార్, సాయి శివ, వంశీ, శివ మహేష్, పండరి, వెంకటేష్, సాయినాథ్, హర్షిత్, మహిళలు విభాగంలో పూజిత ,స్ఫూర్తి, హర్షిత ,రితిక ,స్ఫూర్తి, సన్నిధి, వైష్ణవి ,నవీన, శ్రీనిధి, తబ్బుసం,ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, వ్యామ ఉపాధ్యాయులు హరీష్, పాల్గొన్నారు.

## అట్టహాసంగా పనుల జాతర

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరిలు నూతన పనులకు భూమి పూజలు చేసి అట్టహాసంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం లింగ ంపేట్ మండలంలోని పోల్కంపేట్, లింగంపేట్, ముంబాజిపేట్, పరుమల్ల తాండ, శెట్పల్లి,పరుమల్ల గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పనుల్లో భాగంగా పనుల జాతర కార్యక్రమాన్ని గ్రామసభలు నిర్వహించి పనులను చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పనుల జాతర కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో మండలంలోని పలుగ్రామాల్లో పశువుల షెడ్డు, గ్రామపంచాయతీ భవనాలు,అంగన్వాడి భవనాలు,ఇంకుడు గుంతలు,పశువుల పాకల పనులను పంచాయతీ కార్యదర్శులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శిలు, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు,పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ 84వ సాత్న కోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ఎల్లారెడ్డి అమ్మాయి చింతల తేజస్వి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రం కు చెందిన కుమారి చింతల తేజస్వి ఉస్మానియా వర్సిటీ నుంచి ఎమ్మెస్సీ విభాగంలో జియో ఫిజిక్స్ లో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకు న్నారు ఉస్మానియా యూనివ ర్సిటీ స్నాత్మ కోత్సవం లో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీ మొగులారం కుమార్, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సమక్షంలో ప్రత్యేక అతిథి గా. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణ్ శాలు వాతో సన్మానించి అభినందనలు తెలిపారు , చింతల తేజస్విని తల్లిదం డ్రులు చింతల శంకర్ నేత ఆయన సతీమణి చంద్ర విజయ కుమారుడు గుణధీర్ వారి ఆనందానికి అంతులేకుండా పోయింది చింతల శంకర్ నేత చంద్ర విజయ దంపతుల కుమార్తె అయిన చింతల తేజస్వి ఎంఎస్సీ జియో ఫిజిక్స్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీకి టాపర్గా నిలవడంతో " చింతల తేజస్విని కి ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు వైస్ ఛాన్సలర్లు ఆమెను అభినందించారు ఇప్పటికే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అనేకమంది ఆప్తులు శ్రేయోభిలాషులు విద్యావేత్తలు చింతల తేజస్వినికి అభినందనలు తెలియజేస్తున్నారు.



# మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలి...లేనిచో చర్యలు తీసుకోబడును

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని రైస్ మిల్లర్ సిఎంఆర్ డెలివరీ త్రికరణ పూర్తి చేసి ఇవ్వాలని లేనిచో ప్రత్యేక చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మిల్లరులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ గ్యారెంటిలు సమర్పించాలని ఆదేశించారు. ఐ డి ఒ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అదికారులతో సి ఎమ్ ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి




చేయాలని, ప్రభుత్వం ఖరీఫ్ 2024-25 నకు సంబధించి 12 సెప్టెంబర్ 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణీత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని మరియు బ్యాంక్ గ్యారెంటిలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్ -రా రైస్ మిల్లుల యజమానులు తదితరులుపాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి సన్మానం..

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానో పాధ్యా యునిగా విధు లు నిర్వ హిస్తున్న స్కూల్ అసిస్టెంట్ జీధిద్య మల్టీ జోన్-1లో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయునిగా పదోన్నతి పొంద దంతో అధికార పార్టీ నాయకులు, స్నేహి తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారుల ఉత్తర్వు ల మేరకు మండలంలో స్కూల్ అసిస్టెంట్ లు విధులు నిర్వహిస్తున్న రమా దేవి నాగేపూర్, అరుణ, కళ్యాణి బాలికల ఉన్నత పాఠశాల, పరమేశ్వర్ మద్దేపల్లి, బాజన్న జన్నేపల్లి మొత్తం ఆరుగురికి గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులుగా పదోన్నతి లభించి ంది. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు 15 రోజులలోపు వారికి కేటాయి ంచిన పాఠశాలలలో బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది. స్కూల్ అసిస్టెం ట్లు, ఎస్జిటి ల బదిలీల పై స్టే విధించిన హైకో ర్టు స్టే ను ఎత్తివేసింది. ఎత్తివేసిన రోజే పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించిన విద్యాశాఖ రెండు రోజుల్లో పదోన్నతి ఉత్తర్వులు జారీ చేయడంతో ఉపాధ్యా యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్నేహితులు మాట్లాడుతూ. పదోన్నతి లో భాగంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుని సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ నేర్చుకుంటూ నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, సురేష్, మూస, ముస్తాక్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**ఆర్డీవో పార్థ సింహారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డిలో గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా, సోదరభావంతో నిర్వహిం చుకోవాలని ఆర్డీవో పార్థ సింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో గణేష్ ఉత్సవాల పై పలు ప్రభుత్వ శాఖలు, పొలిటికల్ పార్టీలు, మత పెద్దల ప్రతినిధులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్స వాల నిర్వహణపై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్థ సింహారెడ్డి మాట్లాడు తూ.. గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్ర దాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని ఆయన సూచిం చారు. ఈ సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రాజరెడ్డి, తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఎస్సై బొజ్జ మహేష్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, ఫైర్ అధికారి పాండ్రే వినోద్,కుమార్, వివిధ పార్టీల ప్రతి నిధులు.. తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి,నిమజ్జనంపై సమీక్ష

**సూర్య మాక్లూర్**



వినాయక చవితి, నిమజ్జ నంపై తహసీ ల్దార్ ఆకుల శేఖర్ శుక్రవారం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.గ్రామాల్లో నిర్వ హించే గణేష్ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని కింది స్థాయి అధికా రులకు సూచించాలని పేర్కొన్నా రు.ఈ సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్, ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి,ట్రాన్స్కో ఏఈ మిథున్ పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ జడ్పిటిసి

**సూర్య నాగిరెడ్డిపేట్**



నిజంసాగర్ బ్యాక్ వాటర్ వల్ల మండలంలోని వెంకంపల్లి,తాండూర్, మాటుర్,చీనూర్,వాడి, నాగిరెడ్డిపెట్, బంజారా తండా, లింగంపల్లి గ్రామా లలో పంట పొలాలు అత్యధికంగా ముంపుకు గురవ్వడంతో స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి,శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాగిరెడ్డిపేట్ శివా రులో ముంపుకు గురైన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాంసాగర్ బ్యాక్ వాటర్ ద్వారా నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య, నాయకులు రాజిరెడ్డి, హనుమంత్ రెడ్డి, వంశీకృష్ణ గౌడ్, లక్ష్మీకాంతం, ఫరీద్, తదితరులు ఉన్నారు.

### ఇంటింటికి మొక్కలు నాటడమే కాదు

## వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఐదవ వార్డ్ మున్సిపల్ ప్రత్యేక అధికారి జ్యోతి**

**సూర్య ఎల్లారెడ్డి**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి లక్ష్యం అని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క ఇంటికి ఆరు మొక్కల చొప్పున నాటి ప్రజా సంక్షేమం ధ్యేయంగా వనమో త్సవం కార్యక్రమంలో పాల్గొని పర్యావ రణం పెంపొందించాలని ఐదవ వార్డు ప్రత్యేక అధికారినీ జ్యోతి అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణంలోని ఆరవ వార్డు లో ఆమె ఇంటి ంటికి ఆరు మొక్కలను నేరుగా మున్సిపల్ సిబ్బందితో పంపిణీ చేశారు. ఆ వార్డులో మొత్తం 250 మొక్కలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరు తమ ఇంటి పెరట్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలను తప్పకుండా నాటాలని వాటిని సంరక్షించాలని ఆమె కోరారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి**

**సూర్య, లింగంపేట్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను లింగంపేట్ మండలంలో వెంటనే అమలు చేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ శుక్రవారం తహసీల్దార్ నరేష్ కు వినతిపత్రం అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులకు కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను అమ్ముకోవడం రైతులకు మోసం చేయడమేన న్నారు.వెంటనే రైతులకు తగినంత యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు మాత్రమే ఇవ్వాలని,రైతులకు సన్న వడ్ల పైన 500 రూపాయల పెండింగ్లో ఉన్న బోనస్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.లింగంపేట్ బాలికల ఉన్నత పాఠశాలలో శిథిల వస్తలో ఉన్నందున నూతన భవనం నిర్మాణం చేస్తూ తగిన సౌకర్యాలు, వసతి కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య,ఉపాధ్యక్షుడు మోతే తెనుగు మల్లయ్య,వడ్ల ఎల్లేశం,శివన్న గారి నవీన్ కుమార్,భూత అధ్యక్షులు బొల్లు గణేష్,సంతోష్, దయాకర్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**-ఆర్డీవో పార్థ సింహారెడ్డి**

**సూర్య, లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి ఇంటి నిర్మాణం పనులను త్వర గతిన పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్డిఓ పార్థ సింహారెడ్డి సూచించారు.ఆయన శు క్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం డబ్బులు వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు స్పీడ్ అప్ చేసుకొని బిల్లులు పొందాలని పేర్కొన్నారు.అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యుల పనితీరును ఆరతీశారు.వీరి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, ఈవో శ్రవణ్ కుమార్,లబ్ధిదారులు ఉన్నారు.

### అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసిన

## రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్.

**సూర్య, బీర్కూర్**



పనుల జాతరలో భాగంగా బీర్కూరు మండల కేంద్రంలోని బోయి సంఘం వద్ద అంగన్వాడి భవనానికి రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ భూమి పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పనుల జాతర లో రాష్ట్రమంతా అభివృద్ధి చేయడానికి అన్ని మండలాలలో భారీగా నిధులు మంజూరు చేసిందని ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థలు, నూతన అంగన్వాడి భవనాలు, గ్రామపంచా యతీ భవనాల కు నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రఘు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల వైస్ చైర్మన్ యామరాములు, తాహసిల్దార్ భుజంగరావు, మండల పరిషత్ అధికారి మెహబూబ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ భవనాలకు భూమి పూజ

**సూర్య మాక్లూర్**



పనుల జాతరలో భాగంగా మండల ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని సాట్లాపూర్ తండా,మెట్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయలకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి,ఎంపీవో శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ పద్మాలత,పంచాయతీ రాజ్ ఏఈ సాయి సూర్య,ఏపివో ఓంకార్,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలపై ఎమ్మార్వోకి బిజెపి వినతిపత్రం

**సూర్య కామారెడ్డి టౌన్**



కాంగ్రెస్పాలనలో ఎలక్షన్లకు ముందు కు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను 20 నెలలు గడుస్తున్న కాంగ్రెస్ నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉందని ఆరు గ్యారెంటీ లపై ఎలాంటి స్పందన లేకుండా గాలి వదిలేశారు వాటిని అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ ఎమ్మార్వో కి బిజెపి పట్టణ మరియు గ్రామీణ అధ్యక్షులు వినతిపత్రం సమర్పించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ గ్రామీణ అధ్యక్షులు శ్రీధర్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

### పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ల

## శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నటువంటి పర్సనల్ సెక్యూ రిటీ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమం ను పోలీస్ కమాండ్ కంట్రోల్ హల్ యందు నిర్వహించగా ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజ రు కావడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో VIP ల భద్రతా నేపథ్యంలో సేవలు అందించే PSOల పాత్ర అత్యంత ముఖ్యమైనది. కావున మీ నైపు ణ్యాలను మెరుగుపరచడానికి , అత్యాధునిక విధానాలపై అవగాహన కల్పిం చడానికి, ఇంకా అత్యవసర పరిస్థితుల్లో మీరు తీసుకోవలసిన చర్యలపై స్పష్టత ఇవ్వడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది అని అందు కోసమే ఈ శిక్షణ ఏర్పాటుచేయబడింది అని అన్నారు.ప్రతి PSO అధిక నైపుణ్యంతో, పట్టుదలతో, నిబద్ధతతో ముందుకు వెళ్ళడానికి ఉపయోగ పడుతుంది అన్నారు.మీ భవిష్యత్తు సేవలకు ఈ శిక్షణ మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. కావున ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంను ప్రతీ PSO సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# గణపయ్య రాకకు ఘనమైన ఏర్పాట్లు ముస్తాబు అవుతున్న మండపాలు

**సూర్య వేల్పూర్**

శివపార్వతుల ముద్దుల తనయుడు గణపయ్య రాకకు ఘనమైన ఏర్పాట్లను చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రతి వీధి వీధిన ఘనపయ్యను ప్రతిష్టించడానికి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ప్రతి ఏడు చవితి రోజున నిర్వహించే ఇట్టి పండుగ అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులపాటు సంబరంగా జరిగి గణనాథులు నిమజ్జనంతో పూర్తవుతుంది. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు అందుకొని ఆది దేవునిగా పూజలందుకునే గణపయ్య రాకకు సమయం ఆసన్నమైంది. మరో ఐదు రోజుల్లో ఈ పండుగను నిర్వహించడానికి యువకులు పెద్దలు ఉత్సాహవంతంగా ఏర్పాట్లను చేస్తూ పోటాపోటీగా విగ్రహ ఏర్పాట్లకు ముమ్మరం చేశారు. హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి పండగలను ఆదిదేవునిగా గణపతి పూజ అనంతరం కార్యక్రమాలు ప్రారంభించడం అనేది మన సాంప్రదాయంగా వస్తుంది. ప్రతి కార్యానికి విఘ్నాలు రాకుండా విగ్నేశ్వరుని కొలవడం అనేది మన యొక్క సాంప్రదాయం. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడు జన్మదినం వినాయక చవితి ,వినాయక చవితి పండగ రావడానికి ముఖ్య కారణం ఒకప్పుడు శివుడు వినాయకుడి తలను ఖండించినప్పుడు



పార్వతీమాత దుఃఖించి తన కుమారుడి వినాయకుని పుట్టినరోజునే ప్రజలందరూ జరుపుకోవాలని కోరింది. దీనికి సమ్మతించిన శివయ్య ప్రతి కార్యమునందు గణపతి పూజ అనంతరం ఏ కార్యక్రమమైనా ప్రారంభిస్తారని పార్వతి దేవికి మాట ఇస్తాడు. ఈ రోజున వినాయకుని పుట్టుకను స్మరించుకుంటూ పూజించడంతో విఘ్నాలు తొలగిపోతాయనిది నమ్మకం. పార్వతి దేవి స్నానం చేస్తున్న సమయంలో పోసుకున్న పసుపు ముద్దతో బాలుడిని సృష్టించింది ఆ బాలుడే వినాయకుడు ,శివుని ఆగ్రహానికి గురైన వినాయకుడు శిరస్సు ఖండించడంతో పార్వతి దేవి ఎంతో దుఃఖంతో ఉండడంతో శివుడు తన కుమారుడిని ఆదిదేవుడుగా కొలుస్తారని పార్వతి దేవికి మాట ఇవ్వడంతో ఈ యొక్క వినాయక చవితి పండుగను జరుపుకుంటున్నారు. వినాయక చవితి రోజు నుంచి ప్రతి మండపాలలో అన్న ప్రసాద కార్యక్రమాలు లడ్డూ వేలం పాటలు నిర్వహించి ఒక్కో యువజన సంఘాలు ఒక్కో రకమైన కార్యక్రమాలతో పోరెత్తిపోతాయి. తొమ్మిది రోజులపాటు గణేష్ ని దీక్ష స్వీకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉండ్రాళ్ళ పాయసం చేసి ప్రజలందరికీ పంచిపెట్టి గణేష్ ని ఉత్సవాలు నిర్వహించడం ఆది కాలం నుండి కొనసాగుతున్నది గణేష్ ని పూజ విధానం ముందుగా వినాయ వినాయకుని పూజించడం ద్వారా అనుకున్న కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి అవుతాయి అనేది నమ్మకం గణపతిని గన్నేరు పూలను వినాయక చతుర్థి రోజున పూజకు ఉపయోగించడం వల్ల అష్ట కష్టాలు తొలగిపోతాయి అనేది నానుడి కొనసాగుతుంది ఉదయం పూట తెల్ల గన్నేరు పూలతో శివుడు గణేశుడికి అర్చన చేస్తే కోరుకున్నది సిద్ధిస్తాయనేది ప్రజల నమ్మకం అర్చక పుష్పం పేరుతో గరికతో విఘ్నేశ్వరులను పూజిస్తే సమస్త దోషాలు విఘ్నాలు తొలగిపోతాయని ప్రజలు భావిస్తారు ఈ సూర్యుడికి కూడా ప్రీతికరమైందని ఆరోగ్యం ప్రాప్తిస్తుందని పండితులు చెబుతారు గణేశుడికి చేస్తే శనీశ్వరుడు వల్ల కలిగే నష్టాలనుంచి బయటపడతారనేది పూర్తి విశ్వాసం.

## రాజా బహదూర్ వెంకట రామ రెడ్డి జయంతి వేడుకలు

**సూర్య రెంజల్ :**



మండల కేంద్రంతో పాటు దూపల్లి, బోర్గం,తాడిబిలోలి గ్రామాలలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గతంలో (కొత్వాల్ ) కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెంజల్ మండల రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మతపర మైన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించారు మరియు ముస్లింలు, క్రైస్తవులు మరియు హిందువులు వంటి వివిధ మతాల మధ్య మరియు కన్నడిగులు, మహారాష్ట్రులు వంటి విభిన్న భాషా నేపథ్యం ఉన్న వ్యక్తుల మధ్య మత సామరస్యాన్ని కొనసాగించారు.రెడ్డి ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి విద్యార్థులు కళాశాలలను ఏర్పాటు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, సాయిరెడ్డి, రాజారెడ్డి, నారాయణ రెడ్డి, భూమారెడ్డి, వికాస్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, మండల రెడ్డి సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా న లుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువజన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది, జిల్లా యువజన అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ జన్మదినం పురస్కరించుకొని రక్తదానం తల సేమియా రోగులకు కావలసిన రక్తదానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ,నయీమ్ ,కైలాస శ్రీనివాస్ చంద్రకాంత్ రెడ్డి పండ్లరాజు గొడుగుల శ్రీనివాస్ గోపి గౌడ్ రాజేశ్వర్ గోని శ్రీనివాస్ పంపరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఉపాధి హామీ పనుల జాతర

**ఎంపీడీవో అతినారపు ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలో వివిధ గ్రామ పంచాయతీ లలో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా బిక్క నూరు, అడవి లింగాల, మీసాన్పల్లి గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పనుల జాతరలో మిసన్ పల్లి , అడవి లింగాల ,గేదెల షెడ్ల నిర్మాణానికి మండల ప్రత్యేక అధికారి సురేందర్, ఎంపీడీవో అతినారపు ప్రకాష్ లు భూమి పూజ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పని కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రకాష్, ఏపీవో వినోద్, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, శంకరయ్య, రాజు ఉపా హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

## టవర్ ఏర్పాటు చేయండి..

**సూర్య- నవీపేట్**



సెల్ టవర్ ఏర్పాటు చేయాలని శుక్రవారం బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ రమణ రావు ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జాగారంను కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే టవర్ ఏర్పాటుకు పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందిగాం గ్రామస్తుడు నాగభూషణం మాట్లాడుతూ మండలంలో గల మారుమూల గ్రామమైన నందిగాంలో సెల్ సిగ్నల్స్ అందక జనాలు అవస్థలు పడుతున్నారని, సెల్ సిగ్నల్స్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో పాటు కొండలు చెట్లు ఎక్కాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆన్లైన్ చేసుకోవడం ఇబ్బందిగా మారిందని వాపోయారు. వారితోపాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్ భూషణ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌బివిఆర్‌ఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో ఆర్ బి వి ఆర్ ఆర్ విద్యా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యం లో కోత్వాల్ రాజ బహదూర్ వెంక`ట్రాంరెడ్డి జన్మదినం సందర్భంగా వారి ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమం ట్రస్ట్ చైర్మన్ ఏనుగు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్డి ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహద్దూర్ వెంకట్రామారెడ్డిగారు గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల గ్రామా ల్లో ఉన్నా నిరుపేద బాల ,బాలికలకు విద్యను అందించేందుకు హైదరా బాద్ నగరంలో నైజాం కాలంలోనే హాస్టల్ మరియు పాఠశాలలు ,కళాశా లను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని వారిని ఆదర్శంగా తీసు కొని వారి భాటలో మనం కూడా నడవాలని కోరడం జరిగింది.మన కామారెడ్డి ట్రస్ట్ ఆద్వర్యంలో కూడా త్వరలోనే హస్టల్ ,పాఠశాల ,మరియు వృత్తి నైపుణ్య శిక్షణ కొరకు భవనాల నిర్మాణం ప్రారంభించడానికి సన్నాహం చేస్తున్నామని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఈ చైర్మన్ నాగార్తి చంద్ర రెడ్డి ఉపాధ్యక్షులు కొప్పుల గంగారెడ్డి గడ్డం రమేష్ రెడ్డి మల్లారెడ్డి కరుణాకర్ రెడ్డి భీమిరెడ్డి రాజిరెడ్డి నారాయణరెడ్డి ప్రతాప్ రెడ్డి బాపురెడ్డి సిద్ధరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి

**సూర్య నసురుల్లాబాద్.**



నసురుల్లాబాద్ మండలంలో పలు సమస్యలు పరిష్కారించాలని బీజేపీ నాయకులు శుక్రవారం తహసిల్దార్ సువర్ణకు వినతిపత్రం వచ్చారు. బీజేపీ మండలాధ్యక్షుడు చందూరి హన్మాండ్లు మాట్లాడు తూ,నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గ్రంధాలయం ప్రారంభించినప్పటికీ అందుబాటులోకి లేదని, పశువైద్యశాల,గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరిందని అన్నారు.బస్టాండ్ లో మరుగుదొడ్ల సౌకర్యం లేదని నసురుల్లాబాద్, బైరాపూర్, దుర్కి మిరజాపుర్, నెమలి-బొమ్మందేవ్ పల్లి రోడ్లు ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రోడ్లను వెడల్పు చేసి ప్రమాదాలను నివారించాలని పేర్కొన్నారు. నాచుపల్లి రామాలయం,దుర్కి సోమలింగేశ్వర ఆలయం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం, కొచ్చెర మైసమ్మ ఆలయం భూములను పాత రికార్డు ప్రకారం సర్వే చేయించి సరిహద్దులు ఏర్పాటు చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్,మండల ప్రధాన కార్యదర్శి అక్కం లక్ష్మణ్, బీజేపీమండల ఉపాధ్యక్షుడు శేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు గంగాధర్, పవన్, రాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో తప్పిన పెను ప్రమాదం.

**సూర్య బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్‌లోని క్యాంటీన్‌లో శుక్రవారం పెద్ద ప్రమాదం తప్పింది. క్యాంటీన్ పైకప్పు ఒక్కసారిగా ఊడి కూలిపడింది. అదృష్ట వశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రయాణికులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పైకప్పు కూలిపోవడంతో క్యాంటీన్‌లోని సామాగ్రి దెబ్బతిన్నది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాం దోళనకు గురయ్యారు.అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బస్టాండ్‌లోని పాత భవనాలన్నింటినీ తక్షణమే మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల భక్తి గీతాలు, కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్న వేడుక

**సూర్య రాజంపేట**



చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. సింగరాయి పల్లె జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు, చిన్నారులు పాల్గొని భక్తి గీతాలు ఆలపిస్తూ కోలాట ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాన్ని రిటైర్డ్ టీచర్ తోట రాజరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విద్యార్థుల భక్తి గీతాలు, కోలాట నృత్యం ఆలయానికి విచ్చేసిన భక్తులను ఆకట్టుకుంది. భక్తులు ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఆస్వాదించి ప్రశంసలు కురిపించారు.

## మండల విద్యాధికారికి భాజపా నాయకుల వినతి పత్రం

**సూర్య.బీర్కూర్**



బీర్కూరు మండలం విద్యాధికారి వెంకన్నకు శుక్రవారం రోజు భాజపా నాయకులు వినతి పత్రాన్ని అందజే శారు. మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ మాట్లాడుతూ బరంగేడిగి గ్రామంలో కొత్తగా నిర్మించినటువంటి పాఠశాల భవనం గుత్తేదారుడు నాసిరకంగా నిర్మించడంతో వర్షాకాలం వలన తరగతి గదులలో వర్షపు నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి చెందిన 85 మంది విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని గుత్తేదారుడుపై పై అధికారులకు నివేదిక సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్, మండల ఉపాధ్యక్షులు హనుమాన్లు, వడ్ల బసవరాజ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్..

**సూర్య- నవీపేట్**

మొకన్ పల్లి శివారులో పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మండలంలో గల మోకాన్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 8 వేల 8 వందల 30 రూపాయల, 4 మొబైల్ ఫోన్ లతో పాటు 4 బైకులను స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఆయన మాట్లాడుతూ. పేకాట ఆడడం చెట్టరీత్య నేరమని, పేకాట ఆడిన వారి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.